క్లుప్తంగా

బీఎల్‌వోలకు శిక్షణ



అవగాహన కల్పిస్తున్న అధికారులు

జైనథ్: మండల కేంద్రంలోని రైతువేదిక సంఘ భవనంలో బుధవారం బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో చేపట్టాల్సిన అంశాలపై వివరించారు. ఉమ్మడి మండలాలకు సంబంధించిన ఎన్నికల అధికారి ఇస్తారి మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరికీ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు మీనాక్షి, అజయ్, తహసీల్దార్‌లు ఆత్రం నారాయణ, రాథోడ్ రాజేశ్వరి, సూపర్‌వైజర్లు అనిల్, దేవన్న, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్లకు బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ మహేశ్, రమాకాంత్, రాజశేఖర్‌లు ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, డీటీ ప్రభాకర్, ఆర్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

బోథ్: సొనాల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కటకం చంద్రశేఖర్ కుమారుడు సాత్విక్ జార్ఖండ్ ధన్‌బాద్‌లోని ఐఐటీలో సీఎస్సీ విభాగంలో సీటు సాధించాడు. ఐఐటీ ప్రవేశ పరీక్షలో జనరల్ ర్యాంక్ 5600, ఓబీసీ ర్యాంక్ 1179 ర్యాంకు సాధించాడు. కాగా గ్రామస్తులు బుధవారం సాత్విక్‌కు శాలువాతో సత్కరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్. కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్, మెంటల్ వెల్ బీయింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు హైదరాబాద్‌లోని ఎంబీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు హార్డ్ కాపీలను జిల్లా కేంద్రంలోని బీసీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో 14లోపు అందజేయాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

గుడిహత్నూర్: యువ భారత్‌శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మన్నూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు. దాతలు మదన్ గిత్తే, ముండే శ్యామ్ సహకారంతో అందించడం జరిగిందని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు జాడి సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సభ్యులు విక్కీ, నితేష్ కేంద్రే, పి. నాగ్‌నాథ్, టి.నితీష్ పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్ ప్రారంభం

నార్నూర్: గాదిగూడ మండలంలో ఝరి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈవిద్యా సంవత్సరం నుంచి ఓపెన్ ఓపెన్ టెన్త్ ప్రారంభిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రవీందర్ బుధవారం తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు కలిగి బడి మానేసిన బాల బాలికలు, పాఠశాల విద్యకు దూరమైన వారు ఓపెన్ టెన్త్‌లో జాయిన్ కావాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

జైనథ్: మండల ఎంపీవోగా కన్నాజి మహేశ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో బేల మండల ఎంపీవోగా బాధ్యతలు నిర్వహించి జైనథ్ ఎంపీవోతో పాటు ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు.

నేరడిగొండలో..

నేరడిగొండ: మండల ఎంపీడీవోగా శేఖర్ బుధవా రం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో రాజ్‌వీర్ బదిలీపై ని జామాబాద్ జిల్లాలోని డి చ్‌పల్లికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తలమడుగు మండలం నుంచి నేరడిగొండకు బది లీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టగా కార్యాల య ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు.

రక్షణ చర్యలు చేపట్టాలి

కైలాస్‌నగర్: మొరం తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో చుట్టూ కంచె నిర్మాణం, ప్రమాద గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో వినోద్ కుమార్ ప్రకటనలో తెలిపారు. లేని పక్షంలో డీఎస్ఎస్ 2023 సెక్షన్ 152/2023 ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల మావల మండల కేంద్రంలో ఇద్దరు చిన్నారులు నీటి గుంతలో పడి మృతి చెందిన ప్రదేశంలో ప్రమాద గుర్తింపు బోర్డులు, చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. లేని పక్షంలో బాధ్యులకు రూ.2లక్షల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.

సమ్మె ప్రశాంతం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్మికుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



బోథ్: సమ్మెలో పాల్గొన్న కార్మికులు, నాయకులు



తాంసి: నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



ఇంద్రవెల్లి: ఆందోళన చేస్తున్న కార్మికులు



ఇచ్చోడ: డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



భీంపూర్: సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు



తలమడుగు: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



బజార్‌హత్నూర్: వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



గుడిహత్నూర్: సమ్మె నోటీసు ఇస్తున్న ఏఎన్‌ఎంలు

నోటు పుస్తకాలు పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

తలమడుగు: మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ కుర్మే విశ్వనాథ్ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులే విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. అలాంటి విద్యార్థులను ఆదుకోవాలని ఉద్దేశంతో సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు పాఠశాలలో ఉచితంగా నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిల్, షూ, ఇతర సామగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైస్ చైర్మన్ సోనీ, గంగారెడ్డి, మామిడి లక్ష్మణ్, శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్, ముల్కల రాజేశ్వర్ పాల్గొన్నారు.

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని శ్రీ రమా సత్యనారాయణ స్వామి దేవాలయం (శ్రీ మంగమఠం) లో పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు వైభవ్ శర్మ దూబే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటలకు వ్రత పూజలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ఇంద్రవెల్లి: వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని డీటీసీవో సుమలత అన్నారు. గురువారం మండలంలోని హర్కపూర్, కొలాంగూడ గ్రామాల్లో నిర్వహించిన ర్యాపిడ్ ఫీవర్ సర్వే, మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. సర్వేలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పీఎం జన్మన్ వాహనం ద్వారా ఆదివాసీలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు పూజిత, వైద్య సిబ్బంది వెంకటేశ్, తిరుమల, వైష్ణవి, జ్యోతిక, రమేశ్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: వర్షాకాలం సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కుర్సింగే భీంరావ్ అన్నారు. బుధవారం మండలంలోని చందునాయక్‌తండా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. 55 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో సూర్యప్రకాష్, ఎంఎల్‌హెచ్‌పీ అభిశేక్, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఏఎన్ఎంలు అన్నపూర్ణ, శ్రీలత పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న డీటీసీవో సుమలత

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

నేరడిగొండ: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపూర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస రెడ్డి, సాయన్న, ఆశ కార్యకర్త కమల పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఇచ్చోడ: మండల కేంద్రంలో బుధవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ పాఠశాల ఆవరణ జెండా ఆవిష్కరించారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగారం రమేశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం

ఆదిలాబాద్‌టౌన్: విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నేతాజీ చౌక్‌లో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఏబీవీపీ దేశ సంస్కృతిని చాటిచెప్పేలా పని చేస్తుందన్నారు. దేశ భక్తి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వెంకట్, నాగేందర్ గౌడ్, ప్రశాంత్, మహేశ్, సాయి, శివసాయి, నిఖిల్, అరుణ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

బేల: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామ ఆలయ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు. ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరీ వినోద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత, విద్యార్థులు స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్లు నిఖిల్, మహేశ్, మాడవార్ హరీశ్‌రెడ్డి, మనోజ్ రెడ్డి, నార్లవార్ అజయ్, తరుణ్, కుర్మా పవన్ రెడ్డి, సాయి రెడ్డి, రిమ్స్ వైద్య బృందం పాల్గొన్నారు.

బోథ్: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నాయకులు స్థానిక మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటారు. బోథ్ శాఖ ఆధ్వర్యంలో 77 మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నితిన్, అచ్యుత్, అభిలాష్, దీపక్, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్‌లు తొలగించేందుకు తీర్మానం

ఇంద్రవెల్లి: మండలంలోని వడగామ్ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్‌షాపుల తొలగించేందుకు గురువారం వడగామ్ వీవో మహిళా సంఘాల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. అనంతరం బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న గ్రామాలను సందర్శించి నిర్వాహకులను హెచ్చరించారు. బెల్ట్‌షాప్‌లో నిర్వహిస్తే దాడులు చేసి రూ. 50 వేలు జరిమానా విధిస్తామన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎస్పీ దృష్టి సారించి బెల్ట్ షాపులు తొలగించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఆత్రం భీంబాయి, విజయలక్ష్మి, సోన్‌దేవి, కలబాయి, రత్తుబాయి, నీలాబాయి, ఉమబాయి, లక్ష్మిబాయి, కౌసుబాయి, సీతాబాయి, దేవుబాయి, రూపాబాయి, లచ్చుబాయి, సోంబాయి పాల్గొన్నారు.



బెల్ట్‌షాపు బంద్ చేయించిన మహిళలు

మునిగిన పంటలు



ఆదిలాబాద్ జిల్లాలో గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భీంపోరి, ఆదిలాబాద్‌రూరల్ ప్రాంతాల్లోని జౌకు భూముల్లో సాగుచేసిన పత్తి, సోయా పంటలు పూర్తిగా నీట మునిగాయి. వర్షపు నీరు పంట చేళ్లలోకి చేరి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. – సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

జలపాతం వద్ద పర్యాటకుల సందడి



జలపాతం వద్ద పర్యాటకులు

ఇచ్చోడ: మండలంలోని పెద్ద గుండం జలపాతం వద్ద బుధవారం పర్యాటకుల సందడి నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలపాతం అందాలను వీక్షించారు.

ఆత్మ చైర్మన్‌కు సన్మానం

బోథ్: ఇటీవల నూతనంగా ఆత్మ చైర్మన్‌గా నియమితులైన గొర్ల రాజు యాదవ్, డైరెక్టర్లుగా నియమితులైన అబూద్, శ్రీధర్ ముండే, గడ్డల నారాయణలతో పాటు ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డిలను ఏబీసీ విచార్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ సొనాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పసుల చంటి, రమేశ్ బత్తుల, చెట్ల పెల్లి అనిల్, గాజుల పోతన్న, పోశెట్టి, జుంగాల భోజన్న, జ్ఞానేశ్వర్, రాజేశ్ పాల్గొన్నారు.

13న జిల్లా స్థాయి యోగాసన ఎంపిక పోటీలు

ఆదిలాబాద్: జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పతంజలి యోగా కేంద్రంలో ఈనెల 13వ తేదీన జిల్లా స్థాయి యోగాసన స్పోర్ట్స్ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వయస్సులవారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు.

ఇంద్రవెల్లిలో ముసురు



ఇంద్రవెల్లిలో కురుస్తున్న వర్షం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురు కురిసింది. రోడ్లు చిత్తడిగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రైతులు వ్యవసాయ పనులకు దూరంగా ఉన్నారు.

ఉధృతంగా పెన్‌గంగ

సాత్నాల: గత కొద్ది రోజులకు కురుస్తున్న వర్షాలకు పెన్‌గంగ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీగా వస్తున్న వరద నీటితో జలకళను సంతరించుకుంది.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి షెడ్యూల్ బిజీగా ఉండటంతో పీహెచ్‌సీని అధికారికంగా ప్రారంభించలేకపోయామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలికంగా సేవలు ప్రారంభించి నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఇంద్రజిత్, మురళీధర్, రాము, రాకేశ్, నవీన్, మోరేష్, గణేష్, విజయ్, అశోక్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

ఆదిలాబాద్‌టౌన్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని మహిళ శిశు సంక్షేమ శాఖ వరంగల్ ఆర్‌జేడీ ఝాన్సీలక్ష్మిబాయి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్, జైనథ్ ప్రాజెక్ట్ పరిధిలోని సిర్సన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రం, బాల రక్షక్ భవన్, శిశుగృహాలను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో ఉద్యోగుల పని తీరుపై ఆరా తీశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సఖీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఆమె వెంట జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, అంగన్‌వాడీ సీడీపీవో వనజ, యశోద, సఖీ కేంద్రం కౌన్సిలర్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఝాన్సీలక్ష్మిబాయి

రాష్ట్ర వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయండి

ఆదిలాబాద్‌టౌన్: పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సిడం సాయికుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో వైజ్ఞానిక తరగతుల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12,13 తేదీల్లో వరంగల్‌లో రాష్ట్రస్థాయి తరగతులు జరగనున్నాయన్నారు. విద్య పాత్ర, సమాజ మార్పు, నైపుణ్యాలు, విలువలతో కూడిన విద్య తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఉన్నత విద్య అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధి కోసం బడ్జెట్‌లో 15 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, విఠల్, ధన్‌రాజ్, గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నాణ్యమైన బోధన అందించాలి

బేల: విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని డీఐఈవో జాదవ్ గణేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులు హాజరుతో పాటు కళాశాల రికార్డులను పరిశీలించారు. గతేడాది పరీక్ష ఫలితాలు, కళాశాల వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లెక్చరర్లతో సమావేశం నిర్వహించారు. డీఐఈవో కార్యాలయ సూపరింటెండెంట్ మోసిన్, కళాశాల ప్రిన్సిపల్ బి.భగవాండ్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఐఈవో జాదవ్ గణేష్ కుమార్

ప్రమాదకరంగా మూలమలుపులు

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి వెళ్లే రోడ్డు మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఆ ప్రాంతంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తీసివేసి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



శాంతి భద్రతలకు సహకరించాలి

నేరడిగొండ: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరమని నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ అన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనను గిరిజన లంబాడాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ శాలువాతో సత్కరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లైవ్ మండల ఇన్‌చార్జి రాథోడ్ సందీప్, జిల్లా ఇన్‌చార్జి పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై ఇమ్రాన్ ఖాన్‌ను సన్మానిస్తున్న మహేందర్